కన్వర్జెన్సీ నిధులతో సాగునీటి కాలువల అభివృద్ధి

కలెక్టర్ ఎ.సూర్యకుమారి

విశాలాంధ్ర – విజయనగరం: ఉపాధి హామీ కన్వర్జెన్సీ నిధులతో సాగునీటి కాలువల అభివృద్ధి పనులను చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఎ.సూర్యకుమారి ఆదేశించారు. దీనికోసం యుద్ధ ప్రాతిపదికన ప్రణాళికలు రూపొందిం చాలని కోరారు. సాగునీటి కాలువల్లో పిచ్చిమొక్కలు తొలగింపు, పూడిక తీత పనులను నిర్వహించాలని సూచించారు. నీరు లేని కాలువల్లో వెంటనే పనులను మొదలు పెట్టి, త్వరగా పూర్తి చేయాలని చెప్పారు. మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం క్రింద కన్వర్జెన్సీ నిధులతో ఉద్యానశాఖ, సూక్ష్మ నీటి సేద్యం, పట్టు పరిశ్రమ, సాగునీటి శాఖల పరంగా చేపట్టాల్సిన పనులపై, సంబంధిత శాఖల అధికారులతో తన ఛాంబర్‌లో మంగళ వారం సమావేశాన్ని కలెక్టర్ నిర్వహిం చారు. ఆయా శాఖల పరంగా చేపట్టా ల్సిన పనులపై చర్చించారు. కన్వర్జెన్సీ నిధులను మార్చిలోగా ఖర్చు చేయాల్సి ఉందని, అందువల్ల వెంటనే అంచ నాలను రూపొందించి, పనులను మొద లు పెట్టాలని సూచించారు. కన్వర్జెన్సీ నిధులతో షెడ్ నిర్మాణానికి సుమారు రూ.3లక్షలు వరకు మంజూరు చేయ వచ్చని, అలాగే ఎకరాకు రూ.11 వేలు వరకు నిధులను మంజూరు చేసే అవకాశం ఉందని తెలిపారు. ప్రతీ పనిని వీడియో డాక్యుమెంటేషన్ చేయాలని, సోషల్ ఆడిట్‌ను నిర్వహించాలని సూచించారు. సమావేశంలో డ్వామా పిడి జి.ఉమా పరమేశ్వరి, జెడ్‌పి సిఇఓ కె.రాజ్‌కుమార్, జలవనరుల శాఖ ఇఇ రామ చంద్రరావు, ఎపి మైక్రో ఇరిగేషన్ పిడి పిఎన్‌వి లక్ష్మీనారాయణ, ఉద్యానశాఖ డిడి జమదగ్ని, సెరీకల్చర్ ఎడి సాల్మన్ రాజు పాల్గొన్నారు.

పాల ఉత్పత్తి పెంచేందుకు ప్రభుత్వం కృషి

జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు

విశాలాంధ్ర – గుర్ల: పాల ఉత్పత్తిని పెంచేందుకు ప్రభుత్వం కృషి చేస్తుం దని జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు అన్నారు. మండలంలో తెట్టంగి గ్రామంలో మంగళవారం పెయ్యి దూడల ఉత్పత్తి (లింగ నిర్ధారిత వీర్యం ద్వారా) పథకాన్ని ఆయన ప్రారంభించారు. రాష్ట్ర ప్రభుత్వం రైతన్నలకు ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేసిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి దక్కు తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ రఘురాజు, ఎంపీపీ పొట్నూరు ప్రమీల, వైసీపీ నాయకులు పొట్నూరు సన్యాసి నాయుడు, వైసీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి కెవి సూర్యనారాయణ రాజు, జెడ్పీటీసీ శీర అప్పల నాయుడు, పశు గణభివృద్ధి చైర్మన్ బంగారు నాయుడు, వైస్ ఎంపీపీ తిరుపతిరావు, మధు, మణి, వరద ఈశ్వరరావు జిల్లా పశుసంవర్ధక అధికారి వై.వి.రమణ, ఉప సంచాలకులు రామచంద్రరావు, ఏడి టి.రమణాచలం సర్పంచ్ జమ్ము పార్వతి, స్వామి నాయుడు పాల్గొన్నారు

మహనీయుడు పొట్టి శ్రీరాములు: డిప్యూటీ స్పీకర్

విశాలాంధ్ర – విజయనగరం: ఆంధ్రులకు ప్రత్యేక రాష్ట్రం కావాలని పోరాడి రాష్ట్ర సాధన కోసం తన ప్రాణాలనే అర్పించిన మహనీయుడు పొట్టి శ్రీరాములు అని రాష్ట్ర శాసనసభ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి అన్నారు. రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా కలెక్టర్ కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన కార్యక్రమంలో డిప్యూటీ స్పీకర్ కోలగట్ల మాట్లాడారు. కలెక్టర్ ఏ.సూర్యకుమారి, ఎమ్మెల్సీ పెన్మత్స సురేష్ బాబు తదితరులతో కలసి అమరజీవి పొట్టి శ్రీరాములు చిత్రపటానికి, తెలుగుతల్లి చిత్రపటానికి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో శాసనమండలి సభ్యులు పి.వి.వి. సూర్య నారాయణ రాజు(సురేష్ బాబు), జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్, జిల్లా రెవిన్యూ అధికారి ఎం.గణపతిరావు, జిల్లా వ్యవసాయ సలహా మం డలి చైర్మన్ గేదెల వెంకటేశ్వరరావు తదితరులు పొట్టి శ్రీరాములు, తెలుగుతల్లి చిత్రపటాలకు నివాళులర్పించారు. జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీని వాసరావు, ఎం.పి. బెల్లాన చంద్రశేఖర్, ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు తదితరులు కలెక్టర్ కార్యా లయ ఆడిటోరియంలో అమరజీవికి ఘనంగా నివా ళులర్పించారు. అంతకుముందు కలెక్టర్ కార్యాల యంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి జిల్లా కలెక్టర్ ఏ సూర్యకుమారి రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను ప్రారంభించారు. ఎమ్మెల్సీ సురేష్‌బాబు, జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్, జిల్లా అధికా రులు విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

పట్టభద్రుల ఓటర్ నమోదు వేగవంతం చేయాలి

ఎమ్మెల్యే బొత్స అప్పలనరసయ్య

విశాలాంధ్ర – గజపతినగరం: పట్టభద్రుల ఓటర్ నమోదు ప్రక్రియ వేగవంతం చేయాలని గజపతినగరం ఎమ్మెల్యే బొత్స అప్పలనరసయ్య కోరారు. మంగళవారం జరిగిన సమావేశంలో మాట్లాడారు. నియోజకవర్గ పరిధిలో సుమారు 2600 మంది నమోదు చేసుకున్నారని, పట్టభద్రుల ఓటర్ నమోదు ప్రక్రియ ఈనెల 7వ తేదీతో ముగుస్తుందని కావున ఈ ప్రక్రియ వేగవంతం చేయాలని ఆదేశించారు. సమావేశంలో ఎంపీపీలు బెల్లాన జ్ఞాన దీపిక, చల్ల చలం నాయుడు, గేదెల సింహాద్రి అప్పలనాయుడు, పేరుబండి హైమావతి, జెడ్పీటీసీలు గార తౌడు, రాపాక సూర్య ప్రకాష్‌రావు, నరసింహమూర్తి, రాజేశ్వరి, మండల పార్టీ అధ్యక్షులు వెంకట్రావు, కడుబండి రమేష్ నాయుడు, కృష్ణ జైహింద్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

మంత్రి ధర్మాన నోట...అధర్మాల మాట...

లోక్‌సత్తా రాష్ట్ర అధ్యక్షుడు భీశెట్టి బాబ్జి

విశాలాంధ్ర – విజయనగరం క్రైమ్: మూడు రాజధానులు కాదు విశాఖ మాత్రమే ప్రధాన రాజధాని అని రాష్ట్ర మంత్రి ధర్మాన ప్రసాదరావు ప్రకటించడం సీనియర్ రాజకీయ నేతగా, మంత్రిగా ధర్మాన ప్రసాదరావు లాంటి వారికి తగదని లోక్‌సత్తా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు భీశెట్టి బాబ్జి మండిపడ్డారు. విజయనగరం జిల్లా పార్టీ కార్యాలయంలో మంగళవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ధర్మానికి పదవులు, సంపాదనపై స్వార్థం ఉండొచ్చు కానీ, మరీ ఇంత దిగజారి మాట్లాడటం తగదని అన్నారు. మంత్రి ప్రకటన ముమ్మాటికీ శాసన సభా హక్కుల ఉల్లంఘన పరిధిలోకి వస్తుందని భీశెట్టి అన్నారు. తనపై ఆరోపణలు నిరూపిస్తే భూములు రాసిస్తానన్న మంత్రి ధర్మాన ప్రసాదరావు తన పేరుతో సర్వే నెంబర్లుతో సహా బయటకి వచ్చిన భూముల్లో అక్రమాలు లేవని ఉంటే ప్రభుత్వం వెంటనే తీసుకోవాలని ప్రభుత్వంకి లేఖ రాసి ప్రజలకి విడుదల చెయ్యా లని అన్నారు. ఈ సమా వేశంలో పార్టీ నాయకులు భాస్కరరావు, ఎర్ని బాబు, మాతృభూమి సేవా సంఘం కార్యదర్శి ఇప్పలవలస గోపి పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారమే ప్రభుత్వ సంకల్పం

విశాలాంధ్ర – వేపాడ: ప్రజా సమస్యల పరిష్కారమే ప్రభుత్వ సంకల్పమని శృంగవరపుకోట ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు అన్నారు. మండలం నీల కంఠరాజపురం సచివాలయం పరిధిలో చినగుడిపాల గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ మూడేళ్లలో ప్రభుత్వం అందజేసిన సంక్షేమ పథకాలు అమలు గురించి ఆరా తీశారు. ప్రభుత్వం ద్వారా అమలవుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాల గురించి ముద్రించిన పుస్తకాలు అందజేస్తూ వాటి గురించి ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ వి.వి.చిన రామునాయుడు, ఎంపీపీ దొగ్గ సత్యవంతుడు (సతీష్), మండల పార్టీ అధ్యక్షుడు ముమ్ములూరి జగన్నాథం, వైస్ ఎంపీపీ అడపా ఈశ్వరరావు, పి.ఏ.సి.ఎస్. అధ్యక్షులు వేచలపు రామ్మూర్తి నాయుడు, మండల సర్పంచ్ సంఘం అధ్యక్షుడు నిరుజోగి వెంకటరావు, చినగుడిపాల సర్పంచ్ బోజంకి రామానాయుడు, నీలకంఠరాజ పురం సర్పంచ్ గోటివాడ దేవి, వైస్ సర్పంచ్ కండిపల్లి పెద నాయుడు, నాయకులు పాల్గొన్నారు.

జేఎన్‌టీయూ జీవీ మొదటి అకడమిక్ సమావేశం

విశాలాంధ్ర – విజయనగరం టౌన్: జేఎన్‌టీయూ జీవీ మొదటి అకడమిక్ సెనేట్ సమావేశాన్ని మంగళవారం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ జీవిఆర్ ప్రసాదరాజు ఆధ్వర్యంలో నిర్వహించారు. పలు విద్యా సంబంధిత విషయాలపై చర్చించారు. ఈ సందర్భంగా జేఎన్‌టీయూ కాకినాడలో పీహెచ్‌డీ ప్రవేశం పొందిన ఉత్తరాంధ్ర విద్యార్థులకు వారి ఇష్టానుసారం జేఎన్టీ యూ జీవీ పరిశోధన విభాగంలోనికి మారేందుకు అవకాశం కల్పించాలని నిర్ణయించారు. అదేవిధంగా 2022-23 విద్యా సమస్యలకు సంబంధించిన అకాడమిక్ క్యాలెండర్లను ఆమోదించారు. పరీక్ష నిర్వహణకు సంబంధించిన విధి విధానాలను చర్చించి ఆమోదించారు. ఈ కార్యక్రమంలో రిజిస్టర్ ప్రొఫెసర్ జి.స్వామి నాయుడు, డైరెక్టర్లు ఇతర అకాడమిక్ సభ్యులు పాల్గొన్నారు.

సీసీ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన

విశాలాంధ్ర – బొబ్బిలి: పురపాలక సంఘ పరిధిలో 21వ వార్డు నాయుడు కాలనీలో సి.సి.రోడ్లు, సీసీ డ్రెయిన్లు నిర్మాణానికి ఎమ్మెల్యే శంబంగి వెంకట చిన్న అప్పలనాయుడు, మున్సిపల్ చైర్మన్ సావు వెంకట మురళీ కృష్ణారావు శంకుస్థాపన చేశారు. అనంతరం ఎమ్మెల్యే శంబంగి మాట్లాడుతూ ప్రతి వార్డులో సిమెంటు రోడ్లు, డ్రైనేజీలతో ఉండాలన్నదే ప్రభుత్వ లక్ష్య మన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే సోద రులు మండల పార్టీ అధ్యక్షులు శంబంగి వేణుగోపాల్ నాయుడు, వైస్ చైర్మన్ చెలికాని మురళీకృష్ణ, మునిసిపల్ కమిషనర్ శ్రీనివాసరావు, 21వ వార్డ్ కౌన్సిలర్ మరి శర్ల రామారావు తదితరులు పాల్గొన్నారు.

హుదూద్ కాలనీలో సమస్యలు పరిష్కరించండి

విశాలాంధ్ర –జామి: మండలంలోని అల మండలో ఇటీవల పేదలకు కేటాయించిన హుదూద్ కాలనీలో కనీస సౌకర్యాలను కల్పిం చాలని కోరుతూ సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి డేగల అప్పలరాజు ఆధ్వర్యంలో లబ్ధిదారులు మంగళవారం స్థానిక పంచాయతీ కార్యాలయం ఎదుట ధర్నా చేశారు. ఈ సందర్భంగా అప్పలరాజు మాట్లాడుతూ కేటాయించిన ఇళ్ళల్లో మరమ్మతులు చేపట్టాల్సి ఉందన్నారు. అలాగే విద్యుత్ దీపాలు లేకపోవడంతో విషసర్పాలు తరుచుగా సంచరిస్తున్నాయని, దీంతో ఇళ్ళల్లో ఉన్న వారు భయాందోళనకు గురవుతున్నారని అన్నారు. ఈ విషయమై సచివాలయం కార్యదర్శికి వినతి పత్రం అందజేసారు. ఈ కార్యక్రమంలో హుదూద్ కాలనీ సాధన కమిటీ సభ్యులు చుక్క కృష్ణ, చిట్టిబోయిన రామునాయుడు, లగుడు కనకరాజు, పత్రు సత్తిబాబు, ధర్మశాల బ్రహ్మాజీ పాల్గొన్నారు.

వనితా వాకర్స్ క్లబ్‌కు మహిళా సాధికారత అవార్డు

విశాలాంధ్ర – విజయనగరం టౌన్: పట్టణానికి చెందిన వనితా వాకర్స్ క్లబ్ ఫోర్ట్ శాఖకు మహిళా సాధికారత అవార్డు లభించిందని వాకర్స్ క్లబ్ డిప్యూటీ గవర్నర్ ముళ్ళపూడి సుభద్రాదేవి తెలిపారు. పట్టణ ంలోని శిల్పారామంలో ట్రూ విజన్ సంస్థ నిర్వ హించిన మహిళలు, మహారాణులు అనే కార్యక్రమంలో పాల్గొని కూచిపూడి నృత్యం, ఫ్యాషన్ షో, గాత్రం సంగీతం తదితర విభాగాలలో తమ క్లబ్బు సభ్యులు ప్రదర్శించిన ప్రతిభ ఆధారంగా ఈ అవార్డు లభించిందన్నారు. ఈ కార్యక్రమంలో వనితా వాకర్స్ క్లబ్ అధ్యక్షురాలు సిహెచ్. సాయి సంతోషిణి, కోశాధికారి పార్వతి ప్రతినిధులు హిమబిందు, గురజాడ ఇందిర, కేశవపట్నం చంద్రిక తదితరులు పాల్గొని ప్రసంశలు అందుకున్నట్లు తెలిపారు.

ప్లాస్టిక్ వాడకంతో పర్యావరణానికి తీవ్ర నష్టం

విశాలాంధ్ర – శృంగవరపుకోట: ప్లాస్టిక్ వాడకం వల్ల పర్యావరణానికి తీవ్ర నష్టం వాటిల్లుతుందని ఎంపీపీ ఎస్.సోమేశ్వరరావు హెచ్చరించారు. ఎస్.కోట దేవిగుడి జంక్షన్ వద్ద నుండి ఆర్టీసీ కాంప్లెక్స్ వరకు, మరలా ఆర్టీసీ కాంప్లెక్స్ నుండి పంచాయతీ కార్యా లయం వరకు మంగళవారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ ఎం.వెంకటలక్ష్మి, వైస్ ఎంపీపీ ఇందు కూరి సుధారాజు, ఎస్.కోట సర్పంచ్ గనివాడ సంతోషి కుమారి, పంచాయతీ ఈఓ పాత్రో, వార్డు సభ్యులు మామిడి కృష్ణవేణి, ఆదారి సూరిబాబు, నాయకులు మజ్జి గంగరాజు, బొడ్డేటి సూరి అప్పారావు, వెంకటరమణ పాల్గొన్నారు.

రోలర్ స్కేటింగ్ పోటీలలో నారాయణ పాఠశాల విద్యార్థి ప్రతిభ

విశాలాంధ్ర – విజయనగరం టౌన్: రోలర్ స్కేటింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా క్రీడా పోటీలలో పట్టణంలో రింగ్ రోడ్డు వద్ద ఉన్న నారాయణ ఇంగ్లీష్ మీడియం గ్రూప్ ఆఫ్ స్కూల్ విద్యార్థి ప్రతిభను చాటారు. ఈయన జిల్లా స్థాయిలో మూడు బంగారు పతకాలు, రాష్ట్ర స్థాయిలో మూడు బంగారు పతకాలు సాధించి జాతీయ స్థాయిలో పాల్గొనేందుకు అర్హత పొందారు. ఈ సందర్భంగా బహుమతులు సాధించిన విద్యార్థి విశాల్‌కు ప్రిన్సిపల్ ప్రభావతీదేవి అభినందనలు తెలియజేశారు.

దేశ ప్రజలంతా అమరజీవికి కృతజ్ఞులై ఉండాలి

కలెక్టర్ నిశాంత కుమార్

విశాలాంధ్ర – పార్వతీపురం/ టౌన్: దేశ ప్రజలందరూ అమరజీవి పొట్టి శ్రీరాములకు కృతజ్ఞులై ఉండాలని, దేశంలో భాషా ప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటుకు పొట్టి శ్రీరాములు ప్రాణ త్యాగం కారణమని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ తెలిపారు. రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా మంగళవారం కలెక్టర్ కార్యా లయంలో జెండా వందనం చేసి అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో అమరజీవి పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పులమాలవేసి నివాళు లు అర్పించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ మాట్లాడుతూ అమరజీవి పొట్టి శ్రీరాములు తెలుగు మాట్లాడే ప్రజలకు ప్రత్యేక రాష్ట్రం కావాలని 58 రోజులు కఠిన నిరాహార దీక్ష చేసి ప్రాణ త్యాగం చేశారన్నారు. ఈ కార్యక్రమంలో సంయుక్త కలెక్టర్ ఒ.ఆనంద్, పాలకొండ సబ్ కలెక్టర్ నూరుల్ కమర్, పార్వతి పురం ఆర్.డి.ఓ. కె. హేమలత, జిల్లా అధికా రులు, కలెక్టర్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి క్రీడలకు గిరిజన బాలికలు ఎంపిక

విశాలాంధ్ర – గుమ్మ లక్ష్మీపురం: 8వ రాష్ట్రస్థాయి జూనియర్ బాయ్స్ అండ్ గర్ల్స్ వాలీబాల్ చాంపియన్ షిప్ పోటీలకు గుమ్మలక్ష్మీ పురం మండలం నుండి పి.టి.జి. కాలేజీకు చెందిన ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న ఏ.జ శ్రిత, కె.జి.బి.వి. కాలేజీకు చెందిన టి. ప్రమీల ఎంపికైనట్లు పార్వతీపురం మన్యం జిల్లా వాలీబాల్ కోచ్ బి.వైకుంఠ రావు మాస్టార్ తెలిపారు. అక్టోబర్ 20వ తేదిన విజయనగరం జిల్లా కేంద్రంలో జరిగిన ఎంపిక ప్రక్రియలో ఉత్తమ ప్రతిభ కనపరచారని అన్నారు. నవంబర్ 2 నుండి 4వ తేదీ వరకు రాష్ట్ర స్థాయి పోటీలు బొబ్బిలి పట్టణం రాజా కాలేజీ గ్రౌండ్‌లో జరుగుతాయని ఈ పోటీలలో ఇద్దరు పాల్గొంటారని తెలిపారు. విద్యార్థులకు కాలేజీ ప్రిన్సిపాల్ మేడం డి.భారతి, కె.జి.బి.వి. యస్.ఓ. శ్రీరంజని అభినందనలు తెలిపారు.

జిల్లాలో పీడీ యాక్ట్ కేసు నమోదు

ఎస్పీ విద్యాసాగర్ నాయుడు

విశాలాంధ్ర పార్వతీపురం/ పార్వతీపురం టౌన్: నాటుసారాపై ఉక్కుపాదం మోపామని, జిల్లాలో మూడవసారి పీడీ యాక్ట్ ప్రయోగిం చడం జరిగిందని జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు తెలిపారు. నాటుసారా నియంత్రణ చర్యల్లో భాగంగా జిల్లా ఏర్పడిన దగ్గర నుండి నేటికి 1668 మందిని బైండోవర్ చేయడం జరిగిందని భారీ ఎత్తున నాటుసార అమ్మకం దారులు, రవాణదారులు, నిల్వ కేంద్రాలపై దాడులు ఉధృతం చేసి నేటికి 1150 కేసులు నమోదు చేశామని అన్నారు. 1150 కేసులలో భాగంగా 1361 మందిని అరెస్టు చేసి జైలుకు పంపడంతోపాటు వారి వద్ద నుండి 48,144 లీటర్ల నాటుసారా, 225 వాహనాలు, నల్ల బెల్లం, అమోనియా స్వాధీనం చేసుకోవడమే కాకుండా 1,87,592 లీటర్ల బెల్లపు ఊటను ధ్వంసం చేయడం జరిగిందన్నారు. జిల్లా ఏర్ప డిన కొత్తలో నాటుసారా తయారీ, అమ్మకం, నిల్వ చేసే వారిపై పిడి యాక్ట్ ప్రయోగిస్తామని హెచ్చరిక జారీ చేయటం జరిగిందన్నారు. దానిలో భాగంగా జిల్లా ఏర్పడిన తర్వాత గతంలో సొండి వినోద్, రాయిపల్లి వినోద్‌లపై, ఇప్పుడు ముద్దాడ నరసింగ రావుపై ప్రయోగించడం జరిగిందన్నారు.

బుడ్డిపేట వద్ద ఏనుగుల గుంపు



విశాలాంధ్ర – సీతానగరం: ఏనుగుల గుంపు మండల కేంద్రానికి కూతవేటు దూరంలో ఉండటంతో మండల ప్రజలు భీతిల్లుతున్నారు. సీతానగరం మండలానికి కిలోమీటరు దూరంలో ఉన్న బుడ్డిపేట గ్రామం వద్ద సువర్ణముఖి నదికి ప్రక్కన గల వెదురు పొదల్లో మంగళవారం ఉదయం నుంచి తిష్టవేశాయి. బలిజిపేట మండలం సుభద్ర నుండి ఎస్ ఎస్ పురం, చినఅంకలం మీదుగా సువర్ణముఖినదిని సోమవారం రాత్రి దాటాయి. పెదంకలం చేరుకొని అర్ధరాత్రి సమయంలో రోడ్డుమార్గం ద్వారా బూర్జ, లక్ష్మిపురం మీదుగా బుడ్డిపేట చేరుకున్నాయి. మంగళవారం ఉదయం బుడ్డిపేట మిల్లు వద్ద ఆరుబయట గంట సేపు ఉండగా తండోపతండాలుగా జనాలు తరలివచ్చారు. ఆరున్నర తరువాత నదికి ప్రక్కన ఉన్న ఎదురుపొదల్లో విశ్రాంతి తీసుకుంటున్నట్లు అటవీశాఖ సిబ్బంది తెలిపారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి వీటిని తరలించాలని అన్ని వర్గాల ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

బూర్జలో ఫ్యామిలీ డాక్టర్

విశాలాంధ్ర – సీతానగరం: మండలంలోని బూర్జ గ్రామ సచివాలయంలో కుటుంబ వైద్యుడు విధానంను మంగళవారం పెదంకలం పీహెచ్‌సీ డాక్టర్ రాధాకాంత్ ఆధ్వర్యంలో నిర్వహించారు. పలువురు రోగులకు తనిఖీలు చేశారు. మధ్యాహ్నం పూట నిర్దేశిత గృహాలను, పాఠశాలలను, అంగన్వాడీ కేంద్రాలను సందర్శించి పలు సూచనలు, సలహాలు పాటించాలని సూచించారు. అంగన్‌వాడీ స్కూళ్లు, ప్రభుత్వ పాఠశాలలను సందర్శించి విద్యార్థులకు వైద్య సేవలు అందిస్తామని వైద్యులు నీలిమ చెప్పారు. ఈ కార్యక్రమంలో 104 వైద్యులు వంశీ, సచివాలయ వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

గుమ్మలో మన ఊరు... మన పోలీసు...

విశాలాంధ్ర – కురుపాం: మన ఊరు. ..మన పోలీసు కార్యక్రమంలో భాగంగా పోలీసు చట్టాలపై కురుపాం ఎస్ఐ సిహెచ్ ప్రసాద్ ప్రజలకు అవగాహన కల్పించారు. మంగళవారం మండలంలోని గుమ్మలో ద్రవ్యాలు, దొంగతనాలు, రహదారి భద్రతా, కల్తీ మద్యం పోలీసు రక్షణ చట్టాలు, ఇతర విషయాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ ప్రతినిధి బి.దివా కర్, గ్రామ పెద్దలు, మహిళలు పాల్గొన్నారు.

పాఠశాలలను సందర్శించిన డీఈఓ

విశాలాంధ్ర – సీతానగరం: మన్యం జిల్లా విద్యా శాఖాధికారి డాక్టరు రమణ మండలంలోని సీతానగరం, మరిపివలస జిల్లా పరిషత్ ఉన్నత పాఠ శాలలను మంగళవారం ఆకస్మికంగా సందర్శించారు. విద్యార్థుల యొక్క సామర్థ్యాలను పరిశీలించారు. నాడు నేడు పనులను పరిశీలించి త్వరగా పనులు పూర్తి చేయాలని కోరారు. కార్యక్రమంలో అసిస్టెంట్ కమ్యూనిటీ మొబలైజేషన్ అధికారి చౌక్కాపు శ్రీనివాసరావు, ప్రధానోపాధ్యాయులు ఇళ్లా ప్రసన్న లక్ష్మి, వై.సుధాకర్, పీఆర్‌టీయూ అధ్యక్షుడు తవిటి నాయుడు పాల్గొన్నారు.

సార్వత్రిక పరీక్షలకు 7వ తేదీ గడువు

జిల్లా విద్యాశాఖాదికారి రమణ

విశాలాంధ్ర – పార్వతీపురం టౌన్: సార్వత్రిక విద్యా పీఠం పదవ తరగతి, ఇంటర్మీడియట్ పరీక్షలకు అపరాధ రుసుంతో నవంబరు 7వ తేదీ వరకు గడువు ఉందని జిల్లా విద్యాశాఖ అధికారి డా:యస్.డి.వి.రమణ అన్నారు. ఆంధ్రప్రదేశ్ సార్వత్రిక విద్యా పీఠం పది, ఇంటర్మీడియట్‌లలో ప్రవేశ పరీక్షలను నిర్వహిస్తున్నారని ఈ పరీక్షలకు అభ్యర్థులు రూ200 అపరాధ రుసుముతో నవంబర్ 7లోగా దరఖాస్తులను ఆన్లైన్‌లో సమర్పించాలన్నారు. దరఖాస్తులను నవంబర్ 9లోగా సమర్పించాలని తెలిపారు. ఆసక్తి ఉన్న అభ్యర్థులు ఆయా తేదీలోగా ఫీజ్ చెల్లించి పదవ తరగతి, ఇంటర్మీడియట్‌లలో ప్రవేశ పరీక్షలకు ప్రవేశం పొందగలరని ఆ ప్రకటనలో వివరించారు.

మృతి చెందిన కార్మికుల కుటుంబాలకు పని కల్పించాలి

విశాలాంధ్ర – పార్వతీపురం టౌన్: విధి నిర్వహణలో మరణించిన కార్మికుల కుటుంబంలో ఒకరికి పని కల్పించాలని పారిశుధ్య కార్మికులు మున్సిపల్ వర్కర్స్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయం ఎదుట నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా అధ్యక్ష, కార్యదర్శులు సిహెచ్ సింహాచలం, యన్.మల్లేసు, సిఐటియు గొర్లి వెంకట రమణ మాట్లాడుతూ కరోనా కష్టకాలంలో కూడా సేవలందించిన కార్మికులకు అవార్డులు రివార్డులు ఇవ్వకపోయినా వారి తాత్కాలిక, శాశ్వత సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్య క్రమంలో బంగారు రవి, ఎం.శివ, ఎన్.నిర్మల, వరదరాజు గంగయ్యలు, శ్రీనివాసరావు కార్మికులు పాల్గొన్నారు.

పార్వతీపురం మన్యం

మాతృ మరణాలను నివారించాలి

డీఎంహెచ్‌ఓ జగన్నాధరావు

విశాలాంధ్ర – బెలగాం: మాతృ మరణాలను నివారించాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి బి.జగన్నాధరావు తెలిపారు. ఆయన కార్యాల యంలో జిల్లాలో జరిగిన రెండు మాతృ మరణాలపై సమీక్షా సమావేశం నిర్వహించారు. రేగిడి పి.హెచ్.సి. పరిధి గుమ్మలక్ష్మీపురం మం డలం బిన్నిడి సచివాలయం, కానాసింగి గ్రామం నకు చెందిన 25 సంవత్సరాల మండంగి చామంతి (భర్త ఎం.పూర్ణారావు) పార్వతీపురం జిల్లా ఆసుపత్రిలోను, రాయగడ జమ్ము సచివాల యం పరిధిలో పాముల గోసాడ గ్రామానికి చెందిన 34 సంవత్సరాల మూటక నిర్మల విశా ఖపట్నం కె.జి.హెచ్ నందు జరిగిన మరణాలపై సమీక్ష నిర్వహించారు. పై కేసులలో మరణాలకు గల కారణములను విశ్లేషించి ఎక్కడకి ఎప్పుడు రిఫర్ చేసారో ఎ.ఎన్.ఎం., ఆశాలను, స్టాఫ్ నర్సులను డాక్టర్సును విచారిం చారు. ఈ కార్య క్రమంలో జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. బి.వాగ్దేవి, డిప్యూటీ డి.ఎం .హెచ్.ఒ. డా. అనిల్ కుమార్, డా. కమల కుమారి, గైనకా లజిస్ట్, పి.హెచ్.సి డాక్టర్లు వినోద్, శంకర్ యితర సిబ్బంది పాల్గొన్నారు.

ప్రభుత్వమే నేరుగా ధాన్యం కొనుగోలు చేయాలి

విశాలాంధ్ర – కురుపాం: ప్రభుత్వమే నేరుగా ధాన్యం కొనుగోలు చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 7న పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టరేట్ ఎదుట పిలుపునిచ్చిన ధర్నాలో రైతులందరూ పాల్గొని విజయవంతం చేయాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఉమ్మడి జిల్లా కార్యదర్శి బుడితి అప్పలనాయుడు కోరారు. మంగళవారం కురుపాం, జియ్యమ్మవలస మండలాల్లో పర్యటించి మాట్లాడారు. ధాన్యం కొనుగోళ్ళలో మిల్లర్ల యొక్క దోపిడీకి రైతులు గురవుతున్నారని ఫలితంగా తీవ్రంగా నష్టపోతున్నాడని దళారుల పాలు కాకుండా కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని అన్నారు. ధాన్యానికి క్వింటాకు రూ.2800/- చెల్లించాలని, లచ్చయ్యపేట షుగర్ ఫ్యాక్టరీ రైతులకు కార్మికులకు ఇవ్వాల్సిన బకాయిలను వెంటనే చెల్లించి ఫ్యాక్టరీని తెరిపించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం నాయకులు కొండేటి లింగరాజు, గరుగుబిల్లి సూరయ్య, ఓలేటి దుర్గాప్రసాద్, గవర నాగభూషణ, గొర్ల శంకర్రావు, ఓలక మధుసూదనరావు, కుబ్బిరిక గుంపు స్వామి, తోయక పోలేరావు తదితరులు పాల్గొన్నారు.

వినియోగదారుల రక్షణ చట్టంపై శిక్షణ

విశాలాంధ్ర – బెలగాం: వినియోగదారుల రక్షణ చట్టం 2019పై జిల్లా స్థాయి శిక్షణ కార్యక్రమాన్ని మంగళవారం పార్వతీపురం మన్యం జిల్లా కన్స్యూమర్ రైట్స్ ప్రొటెక్షన్ ఫోరం (సిఆర్.పిఎఫ్) కార్యదర్శి జామి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో పట్టణ అధ్యక్షులు గొర్లి మాధవరావు అధ్యక్షతన స్థానిక శ్రీవారి కళ్యాణ మండపంలో నిర్వహించారు. కన్స్యూమర్ రైట్స్ ప్రొటెక్షన్ ఫోరం జాతీయ కార్యదర్శి సి.ఎస్. రావు, రాష్ట్ర అధ్యక్షులు వి.ఎస్.ఎన్ మూర్తి, ఉపాధ్యక్షులు సిహెచ్ ప్రసాదరావులు మాట్లా డుతూ డబ్బులు చెల్లించి ఏ వస్తువును కొను కున్నా గాని, వస్తు రూపేణా సేవలు పొందినా ఉచితంగా సేవలు పొందినా వారు వినియోగదారునిగా పరిగణింపబడ తారని, వాటి వలన నష్టపోతే వినియోగ దారునిగా నష్టపరి హారం పొందవచ్చు అన్నారు. ఏ వస్తువును కొనుగోలు చేసిన, సేవలు పొందిన వాటికి తప్ప నిసరిగా బిల్లు, రశీదు తీసుకోవాలని తెలిపారు. ప్రతీ ప్యాకింగ్ వస్తువు పైన తయారు, ఎక్స్పైరీల తేదీ, పరిమాణం, ధర ముద్రింపబడి ఉండాలన్నారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు భోగి శ్రీనివాసరావు, ఉత్తరాంధ్ర ఇన్చార్జి చందక అనిల్ కుమార్, లీగల్ అడ్వైజర్ అద్దేపల్లి లక్ష్మీపతిరాజు, జిల్లా, నియోజకవర్గ, పట్టణ స్థాయి ఫోరం కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

పట్టభద్రులు ఓటు హక్కును నమోదు చేసుకోవాలి

విశాలాంధ్ర - శృంగవరపుకోట: పట్టభద్రులంతా తమ ఓటు హక్కును వెంటనే నమోదు చేసుకోవాలని ఎంపీపీ ఎస్.సోమేశ్వరరావు, ఎస్.కోట మేజరు పంచాయతీ సర్పంచ్ గనివాడ సంతోషికుమారి పిలుపునిచ్చారు. ఓటు నమోదు సౌలభ్యాన్ని కల్పిస్తూ శృంగవరపుకోట మేజర్ పంచాయతీ సర్పంచ్ సంతోషి కుమారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఓటు నమోదు కేంద్రాన్ని వారు సందర్శించారు. 7వ తేదీ లోపు నమోదు చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ ముమ్ములూరు వెంకటలక్ష్మి, నాయకులు పాల్గొన్నారు.

టీడీపీ ఆధ్వర్యంలో 'బాదుడే-బాదుడు'

విశాలాంధ్ర - తెర్లాం: మండలంలో పెరిగిన నిత్యావసర వస్తువులు ధరలు, వంటగ్యాస్ ధరలు, పెట్రోల్ డీజిల్ ధరలు, ఆకాశాన్ని అంటిన ఇసుక, సిమెంట్, ఐరన్ ధరలు, వంట నూనె ధరలు, కరెంట్ చార్జీలు, బస్ చార్జీలు తగ్గించాలని డిమాండ్ చేస్తూ టీడీపీ ఆధ్వర్యంలో "బాదుడే బాదుడు" కార్యక్రమాన్ని మంగళవారం చీకటిపేట, పెద్ద పాలవలస, అరసబలగ గ్రామాల్లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు నర్సిపల్లి వెంకట నాయుడు, మాజీ ఎంపీపీ, రాష్ట్ర వాణిజ్య కార్యనిర్వాహ కార్యదర్శి నర్సిపల్లి వెంకటేశ్వరరావు, రాష్ట్ర తెలుగు యువత కార్యనిర్వాహక కార్యదర్శి అమరాపు సురేష్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా గో అష్టమి పూజ

విశాలాంధ్ర - పార్వతీపురం టౌన్: గో అష్టమి సందర్భంగా స్థానిక ప్రసిద్ధి గాంచిన త్రినాథ స్వామి దేవస్థానంలో స్థానికులు, పలువురు మహిళలు గోపూజ నిర్వహించారు. గోపూజ నిర్వహించడానికి భక్తులు అధిక సంఖ్యలో తరలి వచ్చారు. అనంతరం ఆలయ అర్చకులు పద్మనాభ మహాపాత్రో మాట్లాడుతూ గో అష్టమి రోజు గోమాతకు పూజ చేసే ప్రాముఖ్యతను వివరించారు.

10న జిల్లా స్థాయి యువజనోత్సవ పోటీలు

విశాలాంధ్ర - భోగాపురం: రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు యువజన సర్వీసుల శాఖ విజయనగరం జిల్లా విభాగం ఆధ్వర్యంలో ఈనెల 10న జిల్లా స్థాయి యువజనోత్సవ పోటీలు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ బంగారయ్య తెలిపారు. విజయనగరం మహారాజ ప్రభుత్వ సంగీత నృత్య కళాశాల, మహారాజా ఆటానా మస్ కళాశాలలో ఏర్పాటు చేసినట్టు తెలిపారు. 15 సంవత్సరాల నుండి 29 సంవత్సరాల వయస్సు కలిగిన యువత సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొనవచ్చని వివరాలకు సచివాలయాలను, సెట్విజ్‌ను సంప్రదించాలని కోరారు.

సచివాలయ పనుల పరిశీలన

విశాలాంధ్ర - సీతానగరం: మండల కేంద్రం లోని పెదభోగిలి-1 గ్రామ సచివాలయం నిర్మాణ పనులను ఎంపీడీఓ కృష్ణ మహేశ్ రెడ్డి, పంచాయతీ రాజ్ డీఈ, ఏఈలు పరిశీలించారు. త్వరితగతిన మండలంలోని సచివాలయ భవనాలను, రైతుభరోసా కేంద్రాలను, వెల్ నెస్ కేంద్రాల నిర్మాణాలు వేగవంతంగా పూర్తిచేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తేరెజమ్మ, ఎంపీటీసీ బురిడి సూర్యనారాయణ, ఈఓ వెంకటరావు, కార్యదర్శి సుధారాణి తదితరులు పాల్గొన్నారు

పాము కాటుకు వ్యవసాయ కూలీ మృతి

విశాలాంధ్ర - వేపాడ: మండల కేంద్రం వేపాడ గ్రామానికి చెందిన వ్యవసాయ కూలీ పాము కాటుకు గురై మృతి చెందాడు. వివరాల్లోకి వెళ్తే గ్రామానికి చెందిన రౌతు ఈశ్వరరావు (45) మంగళవారం ఉదయం పొలం పనులు చేస్తుండగా పాము కాటు వేసింది. స్థానిక ప్రభుత్వ ఆస్పత్రికి తరలించగా వైద్యాధికారిణి ధరణి స్పందించి చికిత్స అందించి మెరుగైన వైద్యం నిమిత్తం విశాఖ కేజీహెచ్‌కు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందారు. కాగా మృతుడు ఈశ్వరరావుకు భార్య, ఇద్దరు కుమారులు వున్నారు.

కాపులను విస్మరించడం తగదు

విశాలాంధ్ర - గజపతినగరం: కాపులను విస్మరించడం రాష్ట్ర ప్రభుత్వానికి తగదని మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ ఇన్చార్జ్ డాక్టర్ కేఏ నాయుడు అన్నారు. మంగళవారం టీడీపీ మండల అధ్యక్షులు అట్టాడ లక్ష్మీ నాయుడు స్వగృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎన్నికల సమయంలో కాపు రిజర్వేషన్ కల్పించడంతోపాటు రెండు వేల కోట్ల రూపాయలు నిధులు కేటాయిస్తామని మేనిఫెస్టోలో చెప్పినా పట్టించుకోలేదన్నారు. అప్పట్లో విదేశీ విద్యకు 10 లక్షలు రూపాయలు అందించగా ప్రస్తుత ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. ఈ సమావేశంలో మాజీ ఎంపీపీ గంట్యాడ శ్రీదేవి, మండల పార్టీ అధ్యక్షులు లక్ష్మీ నాయుడు, టీడీపీ నాయకులు లెంక బంగారు నాయుడు, గోవిందరావు, రుంకాన అరుణ, వి.వి.ప్రదీప్ కుమార్, గొర్లె ఆదినారాయణ, భాస్కర్‌రావు పాల్గొన్నారు.

కత్తులు, రాడ్లు, కర్రలతో హల్‌చల్

విశాలాంధ్ర - విజయనగరం క్రైమ్: తోటపాలెంలో జరిగిన గౌరమ్మ సంబరాల్లో జొన్న గుడ్డుకి చెందిన వ్యక్తి తోటకాలనీకి చెందిన యువకుడిపై దాడి చేశాడు. అమ్మాయి విషయంలో జరిగిన ఈ గొడవలో జొన్నగుడ్డికి చెందిన యువకుడు తోటపాలంకి చెందిన యువకుడిపై దాడి చేశాడు. ఈ గొడవ కారణంగా సోమవారం రాత్రి 11 గంటల సమయంలో జొన్నగుడ్డుకు చెందిన 50 నుంచి 60 మంది కత్తులు, కర్రలు, రాడ్డులతో దాడి చేశారు. ఈ దాడిలో తోటపాలెం ముచ్చువాని చెరువుగట్టుకు చెందిన ముగ్గురు వ్యక్తులు గాయపడ్డారు. ఈ గొడవతో ఏ సంబంధం లేనటువంటి గుంటుబాని సన్యాసప్పుడు ఆయన కుమారుడు రవికుమార్‌తో పాటు అదే ప్రాంతానికి చెందిన సువ్వడ సాయి గాయపడ్డాడు. గాయపడ్డ బాధితులను ప్రభుత్వ సర్వజన ఆస్పత్రికి తరలించారు. బాధితులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఒకటవ పట్టణ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

సుడిదోమ నివారణకు తక్షణ చర్యలు

విశాలాంధ్ర - విజయనగరం: రైతులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా, ఈ ఏడాది పకడ్బందీగా ధాన్యం కొనుగోలు ప్రక్రియను నిర్వహించాలని జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్ మజ్జి శ్రీనివాసరావు కోరారు. సుడిదోమ నివారణకు తక్షణమే చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఎ.సూర్యకుమారి అధికారులను ఆదేశించారు. జిల్లా వ్యవసాయ సలహా మండలి సమావేశం కలెక్టరేట్ ఆడిటోరియంలో మంగళవారం జరిగింది. ప్రస్తుత పంటల పరిస్థితి, ధాన్యం కొనుగోలుపై చర్చించి, పలు నిర్ణయాలు తీసుకున్నారు. జిల్లా వ్యవసాయ సలహా మండలి ఛైర్మన్ గేదెల వెంకటేశ్వరరావు మాట్లాడుతూ పలు మండలాల్లో వరికి సుడిదోమ సోకిందని, దీని నివారణకు వ్యవసాయశాఖ ద్వారా రైతులకు తగిన సలహాలను అందజేయాలని కోరారు. కలెక్టర్ ఎ.సూర్యకుమారి మాట్లాడుతూ సుడిదోమ నివారణకు తీసుకోవాల్సిన చర్యలను వెంటనే రైతులకు తెలియజేయాలని అన్నారు. ఎంపి బెల్లాన చంద్రశేఖర్ మాట్లాడుతూ 1121 రకం వరివంటకు సుడిదోమ ఎక్కువగా ఆశిస్తోందని చెప్పారు. జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్ మాట్లాడుతూ ఈ ఏడాది ధాన్యం కొనుగోలు ప్రక్రియకు పక్కా ప్రణాళికను రూపొందించినట్లు చెప్పారు. జిల్లా పరిషత్ ఛైర్మన్ మజ్జి శ్రీనివాసరావు మాట్లాడుతూ రైతు కష్టానికి తగిన ప్రతిఫలం పొందే విధంగా ధాన్యం కొనుగోలు ప్రక్రియను నిర్వహించాలని కోరారు. ఈ నెల 15 నుంచే ధాన్యం కొను గోలు ప్రక్రియను ప్రారంభించాలని అన్నారు. ఈ ఏడాది కూడా చెరకును సంకిలి షుగర్ ఫ్యాక్టరీకి తరలించేందుకు ప్రభుత్వం నుంచి అనుమతి వచ్చిందని చెప్పారు. సమావేశపు అజెండాను జిల్లా వ్యవసాయాధికారి విటి రామారావు వినిపించారు. సమావేశంలో ఎంఎల్‌సిలు డాక్టర్ పెనుమత్స సురేష్‌బాబు, ఇందుకూరి రఘురాజు, వ్యవసాయ సలహామండలి సభ్యులు, వ్యవసాయ, అనుబంధ శాఖలు, మార్కెటింగ్, మార్క్‌ఫెడ్, తదితర శాఖల అధికారులు, పాల్గొన్నారు.

హైవే పరిహారం పొందిన రైతుల బ్యాంకు ఖాతాలు స్తంభన

విశాలాంధ్ర-జామి: మండల కేంద్రమైన జామిలోని విశాఖ-రాయపూర్ గ్రీన్‌ఫీల్డ్ జాతీయ రహదారి నిమిత్తం భూసేకరణ చేసిన సంగతి తెలిసిన విషయమే.. జామిలోని సర్వేనెం.460కు సంబంధించి రైతులకు, ఇనాందారుల మధ్య వివాదం నడుస్తున్న నేపథ్యంలో రెవెన్యూ అధికారులు జోక్యం చేసుకుని సాగు రైతులకు పరిహారంను అందజేయడం జరిగింది. కానీ ఈ సర్వేనెంబర్‌లోని భూములపై ఇనాందారులుగా చెబుతున్న కొందరు హైకోర్టును ఆశ్రయించారు. దీంతో కోర్టు చెల్లింపు చేపట్టవద్దని ఆదేశాలు జారీ చేసినట్లుగా సమాచారం. ఇదిలా ఉండగా సోమవారం నుంచి పరిహారం పొందిన దాదాపు 93మంది రైతుల బ్యాంకు ఖాతాలను హోల్డ్‌లో పెడుతున్నట్లుగా వారి ఫోన్‌లకు సమాచారం అందింది. దీంతో రైతులు దీనిపై పరిశీలన చేయగా నగదు విత్‌డ్రా కావడంలేదు. మంగళవారం ఉదయం స్థానిక రైతులు బ్యాంకు మేనేజర్‌ను వివరణ కోరగా తనకు ఆర్‌డివో కార్యాలయంనుంచి వచ్చిన ఆదేశాల మేరకు చెల్లింపులు చేసిన రైతుల ఖాతాలను హోల్డ్‌లో ఉంచడం జరిగిందని వివరించారు. దీనిపై స్థానిక తహశీల్దార్ జి.హేమంత్‌కుమార్‌కు రైతులు విన్నవించగా తానేమీ చేయలేనని, ఇది న్యాయస్థానం ఆదేశాలని, జిల్లా స్థాయిలో అధికారులు పరిశీలన చేస్తారని చెప్పడంతో రైతులు ఆర్‌డివోను కలవాలని నిర్ణయించుకున్నారు.

పీఏసీఎస్ రుణాలపై డీసీసీబీ అధికారుల విచారణ

విశాలాంధ్ర - జామి: మండలంలోని అన్నంరాజుపేట పీఏసీఎస్‌లో మంగళవారం డీసీసీబీ అధికారులు రుణాలపై విచారణ చేశారు. ఈ సొసైటీ పరిదిలో ఎస్‌టివోడి కింద కేవలం 6గురు వ్యక్తులకు రూ.44లక్షలను మంజూరు చేసారు. కానీ వీరి నుంచి రుణాల రికవరీ జరగలేదు. దీనిపై స్పందించిన డిసిసిబి డిజిఎం ఉమామహేశ్వరరావు, ఎస్‌కోట బ్రాంచ్ మేనేజర్ ప్రీతి మానస, సూపర్‌వైజర్ నారాయణలు సొసైటీలో రికార్డుల పరిశీలన చేసారు. ఎస్ఎఓడి కింద సొసైటీ పరిధిలో రూ.12లక్షలు ఉండగా ఎస్‌టివో రుణాలు ఆరుగురి వద్దే 44లక్షలు ఉండడంపై ఆశ్చర్యం వ్యక్తం చేసారు. వెంటనే వీరి నుంచి రికవరీకి చర్యలు తీసుకోవాలని సిఇవో, కార్యదర్శిలను ఆదేశించారు. రికవరీకి పూర్తి స్థాయిలో సహకరించాలని సొసైటీ ఛైర్మన్ కనకరాజును అధికారులు కోరారు.

చెల్లింపులు చేస్తున్నాం.. రశీదులు ఇవ్వడంలేదు..

తామంతా రుణాలకు సంబంధించి ఎప్పటికప్పుడు వడ్డీలను కడుతున్నామని కానీ కార్యదర్శి తమకు ఎటువంటి రశీదులు ఇవ్వడం లేదని పలువురు రైతులు ఆరోపించారు. అలాగే తాము పూర్తిగా లోనును కట్టేసి నా కట్టలేదని రికార్డులలో చూపిస్తున్నారని ఇది అన్యాయమని పలువురు రైతులు డిజిఎం, ఇతర అధికారుల వద్ద ఆవేదన వ్యక్తం చేసారు. ఈ విచారణలో సొసైటీ కార్యదర్శి: విజ్జపు రమేష్, సిఇవో అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఐ జయంతికి అవార్డు

విశాలాంధ్ర - తెర్లాం/బాడంగి: విజయనగరం జిల్లా పూసపాటిరేగ ఎస్ఐ రావాడ జయంతి లైఫ్ టైం అవార్డును సీఎం జగన్ చేతుల మీదుగా అందుకున్నారు. ఇటీవల దిశాలో వచ్చిన కాల్‌కు తక్షణమే స్పందించి, అర్ధరాత్రి సమయంలో చౌదువాడ గ్రామంకు చేరుకొని, పెట్రోల్ దాడిలో తీవ్రంగా గాయపడిన బాధితురాలిని సకాలంలో ఆసుపత్రికి తరలించి ప్రాణాలు కాపాడుటలోను, నిందితుడిని 24 గంటల వ్యవధిలో అరెస్టు చేయుటలో క్రియాశీలకంగా పని చేసినందుకు గాను ఎస్ఐకి ఈ అవార్డు వరించింది. రూ.1 లక్ష నగదు, అచీవ్మెంట్ అవార్డు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గవర్నరు బిస్వభూషన్, వైయస్సార్ సతీమతి వైఎస్ విజయలక్ష్మి, ఇతర అధికారులు, పాల్గొన్నారు.

అధికార పార్టీకి బుద్ధిచెబుదాం: కోళ్ల

విశాలాంధ్ర - శృంగవరపుకోట: పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో అధికార వైసీపీకి బుద్ధి చెప్పాలని మాజీ ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి పిలుపునిచ్చారు. శృంగవరపుకోట మండలం ధర్మవరం గ్రామంలోని బసవేశ్వర కల్యాణ మండ పంలో శృంగవరపుకోట మండల పార్టీ

అధ్యక్షుడు జి.యస్.నాయుడు ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ గ్రాడ్యుయేషన్ ఓటర్ల అవగాహన సదస్సు నిర్వహించారు. వచ్చే ఏడాది మార్చిలో జరగనున్న గ్రాడ్యుయేట్ ఎన్నికల కోసం పట్టభద్రులందరూ తమ ఓటును నమోదు చేసుకోవాలని కోరారు. అనంతరం పార్టీ నాయకులతో కలిసి మాజీ ఎమ్మెల్యే లలితకుమారి శ్రీసన్యాసేశ్వర స్వామి వారిని దర్శించు కున్నారు. ఈ కార్యక్రమంలో శృంగవరపుకోట మండల పార్టీ అధ్యక్షుడు జి.యస్.నాయుడు, ధర్మవరం సర్పంచ్ గాలి సన్యాసయ్య, టీడీపీ సీనియర్ నాయ కులు లగుడు తిరుపతి, ధర్మవరం గ్రామ టీడీపీ ఉపాధ్యక్షులు పెంట సంతోష్, మాజీ సర్పంచ్ శ్రీను, కృష్ణాపురం కోటాన శ్రీను, మామిడిపల్లి బుజ్జి తదితరలు పాల్గొన్నారు.

కెరీర్ గైడెన్స్‌పై వెబ్‌నార్

విశాలాంధ్ర - డెంకాడ: మిమ్మల్ని మీరు అన్వేషించుకునే అవకాశం అనే అంశంపై వెబ్‌నార్‌ను నిర్వహించింది. ఈ కార్యక్రమానికి, ముంబైలోని యాక్సిల రేటెడ్ క్లీనింగ్ సిస్టమ్స్ టెక్నికల్ మేనేజర్ (రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్) డా. ప్రీతి పాల్ రిసోర్స్ పర్సన్‌గా వచ్చారు. దేశంలో ఒక వ్యవస్థాపకుడు, స్టార్టప్‌గా మార దానికి మార్గాలు, కార్యక్రమాలపై చర్చించారు. డాక్టర్ పాల్ స్టార్టప్‌ను ఎలా అభివృద్ధి చేయాలనే దానిపై ఇన్‌పుట్‌లను అందించారు. ఈ కార్యక్రమంలో డా. వి.ఆర్ శంకర్ చీలా, డా. పి.మార్కండేయ రాజు తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయ పంపు సెట్లకు మీటర్లు అన్యాయం

విశాలాంధ్ర - దత్తిరాజేరు: వ్యవసాయ పంపు సెట్లకు మీటర్ల అమర్చి విద్యుత్ రంగానికి ఆఫ్ చార్జీలు వసూలు దారుణమని మండల టీడీపీ ప్రధాన కార్యదర్శి మిత్తిరెడ్డి ఈశ్వరరావు అన్నారు. 2014 నుండి 2019 గత ప్రభుత్వం కాలానికి సంబంధించిన రెండు వేల నూట మూడు కోట్ల రూపాయలు ట్రూ అప్ పేరుతో ఇప్పుడు వసూలు చేయడం ప్రభుత్వం దగా కోరుతనానికి నిదర్శనమన్నారు.

గ్రీన్‌ఫీల్డ్ జాతీయ రహదారి పనుల పరిశీలన

విశాలాంధ్ర-జామి: విశాఖనుంచి రాయపూర్‌కు నిర్మిస్తున్న గ్రీన్ ఫీల్డ్ జాతీయ రహదారి పనులను రహదారిభవనాలశాఖ రాష్ట్ర ముఖ్యకార్యదర్శి ప్రవీణ్‌ప్రకాష్ మంగళవారం పరిశీలన చేసారు. మండలంలోని అలమండ, శిరికిపాలెం గ్రామాల నుంచి ప్రారంభమైన పనుల తీరును ఆయన స్వయంగా పరిశీలించారు. నిర్మాణంకు సంభందించి జిల్లాలో వివరాలను జెసి మయూర్‌అశోక్, ఆర్‌డివో సూర్యకళ, తహశీల్దార్ జె. హేమంత్‌కుమార్‌లు వివరించారు. జాతీయ రహదారి నిర్మాణానికి ఎటువంటి ఇబ్బందులు లేవని తెలిపారు. భూసేకరణపైనా ముఖ్యకార్యదర్శికి వివరించారు. అనంతరం జాతీయ రహదారి నిర్మాణ పనులు చేపడుతున్న సిబ్బందితో ఆయన మాట్లాడి పనులు వేగంగా జరిగేలా చూడాలని సూచించారు. ముఖ్యకార్యదర్శిగా మండలానికి విచ్చేసిన ప్రవీణ్‌ప్రకాష్‌కు స్థానిక రెవెన్యూ సిబ్బంది ఘన స్వాగతం పలికారు.

వన సమారాధనలో ఉల్లాసంగా సీనియర్ సిటిజన్స్

విశాలాంధ్ర -,విజయనగరం క్రైమ్ : విజయనగరం సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక శిల్పారామంలో కార్తీక వన సమారాధన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సీనియర్ సిటిజన్స్ ఆటపాటలు, నృత్య పోటీలతో ఉల్లాసంగా గడిపారు. తమ వయోభారాన్ని పక్కనపెట్టి సీనియర్ సిటిజనులందరూ చిన్నపిల్లలు మాదిరిగా పాటలు పాడుతూ, ఆటలాడుతూ, నృత్యాలు చేస్తూ ఆనందంగా గడిపారు. ఈ సందర్భంగా ఆ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ కట్టమూరి చంద్రశేఖర్, ట్రాఫిక్ డిఎస్పి ఎల్ మోహన్ రావు మాట్లాడుతూ మనసును ప్రశాంతంగా ఉంచుకుంటే ఎటువంటి అనారోగ్య సమస్యలు దగ్గరకి రావని అన్నారు. మానసిక ప్రశాంతతను మించిన ఆరోగ్యం లేదని, మనసును స్థిమితంగా ఉంచుకోగలిగితే మానసిక ఆరోగ్య సమస్యలు రావని పేర్కొన్నారు. ఈ సందర్భంగా జనవిజ్ఞాన వేదిక సాంస్కృతిక విభాగం రాష్ట్ర కన్వీనర్ గంద్రెటి శ్రీనివాసరావు అలియాస్ డప్పు శ్రీను తన ఆటపాటతో సీనియర్ సిటిజనులను పుర్రుతులు ఊగించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి బి. జగన్నాథం, ఆర్గనైజింగ్ సెక్రటరీ సుంకరి సూర్యనారాయణ, కోశాధికారి బీవీ రమణలతోపాటు పెద్దింటి అప్పారావు, ధవళ సర్వేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలి

విశాలాంధ్ర - వేపాడ: మండలంలోని పలు పాఠశాలల్లో విద్యార్థులు ఎదుర్కొం టున్న సమస్యలను పరిష్కరించాలని ఎస్.ఎస్.యు.ఐ రాష్ట్ర కార్యదర్శి పాత్రుడు డిమాండ్ చేశారు.

మంగళవారం మండల నాయకుడు యుగంధర్‌తో కలిసి ఆయన నీలకంఠరాజుపురం జిల్లా పరిషత్ పాఠశాలను, మోడల్ స్కూల్‌ను సందర్శించారు. ఎస్.కె.ఆర్ పురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు సరిపడా భోజనం పెట్టకపోవడంపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ విషయంపై ప్రధానోపాధ్యాయున్ని ప్రశ్నించగా సరైన సమాధానం చెప్పక పోవడం విడ్డూరమన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఎస్.యు.ఐ నాయకులు తరుణ్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలు అందించడమే లక్ష్యం

ఎమ్మెల్యే బొత్స అప్పలనరసయ్య

విశాలాంధ్ర - గంట్యాడ: పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలు ప్రజలకు అందజేసే విధంగా ప్రభుత్వం పని చేస్తుందని గజపతినగరం ఎమ్మెల్యే బొత్స అప్పల నరసయ్య, ఎమ్మెల్సీలు పి.సురేష్ బాబు, రఘురాజులు అన్నారు. మంగళవారం డొంకాడ రాంబద్రపురం గ్రామాలలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో వీరికి అపూర్వ స్వాగతం లభించింది. ఈ కార్యక్రమంలో ఎంపీపీ హైమావతి, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు జైహింద్ కుమార్, ఏఎంసీ ఛైర్మన్ ముత్యాల నాయుడు, జడ్పిటిసి నరసింహామూర్తి పాల్గొన్నారు.

బాధితురాలికి ఆర్థిక సాయం

విశాలాంధ్ర - బొండపల్లి: మండలంలోని అంబటివలస గ్రామం అయ్యన్న అగ్రహారంలో పూరి గుడిసె కాలిపోయి సర్వం కోల్పోయిన బాధితురాలు అరుణమ్మకు ఎంపీపీ చలం నాయుడు ఆర్థిక సాయం అందజేశారు. మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో గల తన చాంబర్లో బాధితురాలికి తన సొంత నగదు అందజేశారు. ఈ కార్యక్రమంలో రాచకిండం పిఎసిఎస్ అధ్యక్షులు గొల్లు సతీష్ కుమార్, రాపాక మోహన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ ప్రారంభం

విశాలాంధ్ర - గరివిడి: మండలంలో కోనూరు గ్రామంలోని జగనన్న కాలనీలో ఏర్పాటు చేసిన విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌ను చీపురుపల్లి మాజీ ఏఎంసీ చైర్మన్, ఎంపీపీ భర్త మీసాల విస్సువేశ్వరరావు చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గరివిడి వైస్ ఎంపీపీ రామకృష్ణరాజు, కోనూరు పీఏసీఎస్ యలకల అప్పల నాయుడు, సర్పంచ్ బూడి శ్రీరాములు, వెదుల్లవలస సర్పంచ్ గుడివాడ తమ్మి నాయుడు, మందిరవలస ఎంపీటీసీ యాల్లంటి పోలీస్ నాయుడు పాల్గొన్నారు.

సైబర్ క్రైంపై అవగాహన

విశాలాంధ్ర - గరివిడి: ఆదర్శ డిగ్రీ కళాశాల విద్యార్థులకు ఎస్ఐ మురళి సైబర్ క్రైం, రోడ్డు ప్రమాదాలు, దిశ యాప్‌పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మురళి మాట్లాడుతూ మొబైల్‌లో లోన్ యాప్ పట్ల అప్రమత్తంగా వుండాలన్నారు. ప్రతి ఒక్క విద్యార్థి రోడ్డు భద్రత పాటించాలని అన్నారు. దిశ యాప్ డౌన్లోడ్ చేసికొని రక్షణ పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, కళాశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

పైడితల్లి అమ్మవారికి విశేష పూజలు

విశాలాంధ్ర - విజయనగరం టౌన్: ఉత్తరాంధ్ర ప్రజల ఆరాధ్య దైవం శ్రీ పైడితల్లమ్మ వారి సిరిమాను ఉత్సవాల్లో భాగంగా మంగళవారం ఉయ్యాల కంబాల నేపథ్యంలో ఉదయం నుండే భక్తులు అమ్మవారిని దర్శించేందుకు సుదూర ప్రాంతాల నుండి చదురు గుడి వద్దకు విచ్చేశారు. అమ్మవారికి ఉదయం పంచామృతాభిషేకాలు, అర్చనలు నిర్వహించి విశేష అలంకరణ చేశారు. వి ఎం ఆర్ డి ఏ చైర్ పర్సన్ అక్కరమాని విజయలక్ష్మి, రాష్ట్ర ఆడిట్ డైరెక్టర్ హరి ప్రకాష్, జిల్లా ఆడిట్ అధికారిని అరుణకుమారి అమ్మవారిని దర్శించుకున్నారు. దేవస్థానం ఈవో కిషోర్ కుమార్ అమ్మవారి చిత్రపటాన్ని ప్రసాదాలను అందజేశారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ అధికారులు చర్యలు చేపట్టారు.

దాబాలలో మద్యం విక్రయిస్తే చర్యలు

విశాలాంధ్ర - రామభద్రపురం: దాబాలలో అక్రమంగా మద్యం మమ్మితే చర్యలు తప్పవని బొబ్బిలి సీఐ తిరుమలరావు హెచ్చరించారు. మంగళవారం స్థానిక పోలీస్ స్టేషన్లో రెస్టారెంట్, దాబా హోటల్ యజమానులతో సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. రాత్రిపూట దాబాలలో రెస్టారెంట్‌లో అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే దాబాలు సీజ్ చేస్తామని అన్నారు. అలాగే రాత్రిపూట 11 గంటల లోపు దాబాలను మూసివేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్సై సురేంద్ర నాయుడు హోటల్స్, డాబా, రెస్టారెంట్ యజమానులు పాల్గొన్నారు.

వలంటీర్లు ప్రజాసమస్యలు తెలుసుకోవాలి

విశాలాంధ్ర -పార్వతీపురం రూరల్: గ్రామాల్లో ఉన్న వాలంటీర్లు తమ తమ క్లస్టర్ పరిధిలో ఉన్న ఇండ్లను ప్రతిరోజు సందర్శించి ప్రజాసమస్యలు తెలుసుకొని వాటిని తక్షణమే ఉన్నతాధికారులకు తెలియజేయాలని ఎంపీడీవో అఖిల్ జావిద్ ఆదేశించారు. మంగళవారం మండలంలోని కృష్ణ పల్లి, ఎల్ఎన్ పురం, పెద్దమరికి గ్రామాల్లో గల గ్రామ సచివాలయలను ఈవోపీఆర్డి కృష్ణనితో కలిసి సందర్శించారు. సచివాలయాల్లో ఉన్న రికార్డులు ఎప్పటికప్పుడు పూర్తి చేయాలని ఉన్నతాధికారుల ఆదేశించిన విషయాలను అడిగిన సమాచారాన్ని తక్షణమే అందజేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీలు నరేంద్ర అప్పలనాయుడు. చంద్రశేఖర్ పాల్గొన్నారు.

పొట్టి శ్రీరాములుకు ఘన నివాళి

విశాలాంధ్ర - విజయనగరం క్రైమ్: ఆంధ్ర రాష్ట్ర స్థాపన కోసం తన ప్రాణాల్ని విడిచిపెట్టిన మహనీయుడు పొట్టి శ్రీరాములని జిల్లా ఎస్పీ ఎం.దీపిక అన్నారు. జిల్లా పోలీసు కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అవతరణ

దినోత్సవం మంగళవారం ఘనంగా నిర్వహించారు. అమరజీవి పొట్టి శ్రీరాములు చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఎఆర్ డిఎస్పీ ఎల్.శేషాద్రి, ఎస్సీ మరియు ఎస్టీ సెల్ డిఎస్పీ ఆర్.శ్రీనివాసరావు, ట్రాఫిక్ డి.ఎస్.పి ఎల్.మోహనరావు, డిపిఓ ఎఓ వెంకట రమణ, సిఐలు జి.రాంబాబు, జే. మురళి, ఆ రైలు చిరంజీవి,పి.నాగేశ్వరరావు, మరియన్ రాజు, రమణమూర్తి, న్యాయ సలహాదారులు వై.పరశురాం, డిపిఓ సూపరింటెండెట్లు కామేశ్వరరావు, ప్రభాకరరావు, కామేశ్వరరావు పాల్గొన్నారు.

పార్వతీపురం రూరల్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అవతంలో పొట్టి శ్రీరాములు ఎంతో కీలకపాత్ర పోషించారని మాజీ ఎమ్మెల్యే బొబ్బిలి చిరంజీవులు అన్నారు. మంగళవారం స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పొట్టి శ్రీరా

ములు జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించి ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పిం చారు. పట్టణ టిడిపి అధ్యక్షులు గుంప్రెడ్డి రవికుమార్ మాజీ ఏఎంసీ చైర్మన్ రెడ్డి శ్రీనివాసరావు టిడిపి నాయకులు ద్వారపురెడ్డి తిరుపతిరావు తదితరులు పాల్గొన్నారు.

విజయనగరం టౌన్: స్థానిక తోటపాలెంలో గల సత్య డిగ్రీ, పీజీ కళాశాలలో మంగళవారం ఆంధ్ర రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని జరిపారు. కళాశాల సంచాలకులు

డాక్టర్ ఎం.శశి భూషణరావు అమరజీవి పొట్టి శ్రీరాములు, తెలుగు తల్లి చిత్రపటానికి పూలమాలను వేసి జ్యోతి ప్రజ్వలన చేసి నివాళులర్పించారు. కళాశాల హిస్టరీ లెక్చరర్ బి.స్వరూప నాయుడు ఆంధ్ర రాష్ట్ర అవతరణ గురించి జరిగిన పోరాటాలను విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం. వి.సాయి దేవ మణి, కళాశాల ఎన్సిసి ఆఫీసర్స్ కెప్టెన్ ఎం.సత్యవేణి, ఉదయ్ కిరణ్ పాల్గొన్నారు.

సీతానగరం: ఆంధ్రప్రదేశ్ అవతరణకు అమరజీవి పొట్టి శ్రీరాములు చేసిన త్యాగం మరువలేనిదని ఎంపిడిఓ కృష్ణ మహేశ్ రెడ్డి అన్నారు. మంగళవారం స్థానిక

మండల పరిషత్ కార్యాలయంలో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర అవతరణ దినోత్సవ సందర్భంగా అమరజీవి పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పరిపాలన అధికారి ప్రసాద్, మండల పంచాయతీ విస్తరనాధికారి వర్మ, ఉపాధి హామీ పథకం ఏపిఓ నాగలక్ష్మి, మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది, కార్యదర్శులు పాల్గొన్నారు. పెదబోగీలి పంచాయతీ కార్యాలయం వద్ద జరిగిన కార్యక్రమంలో సర్పంచ్ తేరేజమ్మ, ఈఓ వెంకటరావు, ఎంపిటిసి బురిడి సూర్యనారాయణ, కిరణ్ కార్యదర్శి సుధారాణి, జిల్లా ఆర్యవైశ్య సంఘం ప్రధాన కార్యదర్శి మమ్ముల విశ్వేశ్వరరావు, సత్యనారాయణ, కూర్మదాసు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

గరివిడి: ఆంధ్ర రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా గరివిడి రైల్వే గేటు వద్ద గల అమరజీవి పొట్టి శ్రీరాములు విగ్రహానికి జిల్లా ఆర్యవైశ్య సంఘం ఉపాధ్యక్షులు గుప్తా పూలమాలవేసి నివాళులు

అర్పించారు. కార్యక్రమంలో గరివిడి సంఘ అధ్యక్షులు ఎస్.వెంకటరాజు, కార్యవర్గ సభ్యులు అమరా శంకర్రావు, అమరా వాసుదేవరావు, కందుల అప్పలరాజు, విశ్రాంత ఉపాధ్యాయులు అప్పలస్వామి, గరివిడి సంఘ కార్యదర్శి జయ సత్యారావు పాల్గొన్నారు.

శృంగవరపుకోట: ఆంధ్రప్రదేశ్ అవతరణ దినోత్సవ వేడుకలను ఎస్.కోటలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఎస్.కోట గాంధీ పార్కు వద్ద గల శ్రీపొట్టి శ్రీరాములు విగ్రహానికి ఎంపీపీ సండి సోమేశ్వరరావు,

జెడ్పీటీసీ సభ్యులు ఎం.వెంకటలక్ష్మి, వైస్ ఎంపీపీ ఇందుకూరి సుధారాజు, ఎస్.కోట మేజర్ పంచాయితీ సర్పంచ్ జి.సం తోషికుమారి తదితరులు పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్లు మామిడి కృష్ణవేణి, అదారి సూరిబాబు పాల్గొన్నారు.

తెర్లాం: మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం ఆంధ్రప్రదేశ్ అవతరణ దినోత్సవం సందర్భంగా ఎంపీడీఓ ఎస్.రాయకృష్ణ పొట్టి శ్రీరాములకు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, మండల అధికారులు, కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.